ఆంధ్ర జ్యోతి

మంగళవారం 26, ఫిబ్రవరి 2008 15

## ప్రజావాణి

# ఆన్‌లైన్ అర్జీల వివరాలు

## 645 పరిష్కారం..503 పెండింగ్

**(ఆన్‌లైన్, అనంతపురం)**
ఫిర్యాదుల దినోత్సవంలో ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించే పరిష్కారం కొరకు సంబంధింత అధికారులకు ఇచ్చే ఆర్జీ వివరములన్ని 'ప్రజావాణి' అన్‌లైన్‌లో ఉంచడం జరిగిందని కలెక్టర్ ఎన్.శ్రీధర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవిన్యూభవన్‌లో జరిగిన ఫిర్యాదుల దినోత్సవంలో అధికారులకు కలెక్టర్ పలు సూచనాలు చేశారు. అధికారుల ఆర్జీలను పరిష్కరించి ఎప్పటికప్పుడు నివేదికను ఆన్‌లైన్‌లో ఉంచాలన్నారు. వ్యక్తిగత శ్రద్ధ కనబరిచి సత్వరమే పరిష్కారం చేయగలిగినప్పుడే ఆర్జీదారుల రద్దీ తగ్గుతుందన్నారు. ఇంతవరకు 1148 ఆర్జీలు స్వీకరించగా అందులో 645 పరిష్కారించడం జరిగిందని ఇంకనూ 503 పరిష్కారించాల్సి ఉందన్నారు. రుణాల మంజూరు, ఇందిరమ్మ గృహాలు, ఫించన్లు మంజూరు, ఆర్థికపరమ్మైనటు వంటి ఆర్జీలను సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కారించాలన్నారు. అదే విధంగా పై అధికారులకు ప్రతిపాదించాల్సినవి, విచారణ నిర్వహించాల్సిన ఆర్జీల గురించి సత్వరమే చర్యలు చేపట్టి పూర్తి నివేదికలను ప్రజావాణిలో ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అవినీతి రహిత అనంత కోసం నిర్వహిస్తున్న 3కెరన్‌లో పాల్గొనాలని కలెక్టర్ శ్రీధర్ అధికారులకు సూచించారు. మార్చి 2న జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కాలేజి నుంచి ప్రారంభమయ్యే 3కె రన్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.